



Visit us @ http://epaper.suryaa.com
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం, 19 అక్టోబర్ 2024
పేజీలు : 06


# ఆలయ భూమి కబ్జా....

♦ కమిషనర్ కు పిర్యాదు చేసిన కార్పొరేటర్

మాక్లూర్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్



మాక్లూర్ మండలం మాణిక్ భండారు గ్రామంలో గల గంద్ర వెంచర్ లో దేవాదాయ భూమిని కబ్జా చేసి వెంచర్ నిర్మించారని 2వ డివిజన్ కార్పొరేటర్ రాయ్ సింగ్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ను కలిసి పిర్యాదు చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సహాయ కమిషనర్ విజయ రామారావు దేవాదాయ భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ రాయ్ సింగ్ తెలిపారు.

# మరమ్మత్తులకు నిధులు మంజూరు.

భీమ్‌గల్ అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్



భీమ్‌గల్ మండలంలోని దేవన్‌పల్లి, పురనిపేట్ అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ ఒక్కో కేంద్రానికి మండల పరిషత్ సాధారణ నిధుల నుంచి రూ. 50వేల చొప్పున మంజూరు కాగా, శుక్రవారం ఉత్తర్వుల కాపీని అందజేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవోలు జ్ఞానేశ్వరి, స్వర్ణలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, శారద, సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్, తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా కొరకు దరఖాస్తుల ఆహ్వానం

గాంధారి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 18

గాంధారి మండలం మొండి సడక్ (సర్వాపూర్ ) వద్ద నూతనంగా మంజూరు అయిన మీ సేవా కేంద్రానికి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు తహసీల్దార్ సతీష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి ఆర్డిఓ ప్రభాకర్ సూచనలతో మండలంలో నూతనంగా మీ సేవా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేల 18 వ తేది నుండి 21 వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవలన్నారు. దరఖాస్తు దారుడు 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి గ్రాడ్యుయేట్ ఆపై చదువులు చదివి, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. అలాగే మీ సేవా కేంద్రం నిర్వహించుటకు మౌలిక సదుపాయాలు కల్గివుండాలన్నారు. అభ్యర్థులకు రాత పరీక్ష తర్వాత మౌఖిక పరీక్ష నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

# ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేయడం సరికాదు.

ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 18 సూర్య మేజర్ న్యూస్.




కొందరు బిఆర్ఎస్ నాయకులు పనిగట్టుకుని ఎమ్మెల్యే పై పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు దొండి ప్రకాష్, కార్యదర్శి మిర్యాల్కర్ కిరణ్, కలిగోట ప్రశాంత్, బాసట్టి రాజ్ కుమార్, నగేష్ చారి, జుగ్గే ప్రసాద్ తదితరులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ మాట్లాడుతూ., హిందువులపై జరుగుతున్న ఆకృత్యాల విషయంలో స్పందించని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని నిందించడం సరికాదన్నారు. ముత్యాలమ్మ గుడి సంఘటన విషయంలో హిందువులను మేల్కొల్పే ప్రయత్నంలో జాగ్రత్త చేయడం జరిగిందే తప్ప ఎలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. టిఆర్ఎస్ నాయకులు మీ అర్హతలను గుర్తించి నోరు మూసుకోవాల్సిందిగా హితవు పలికారు. ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# నూతన కోర్సుల్లో అడ్మిషన్లను వేగవంతం చేయాలి.

♦ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్






కామారెడ్డి బ్యూరో, అక్టోబర్ 18 సూర్య మేజర్ న్యూస్.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో నూతన కోర్సుల్లో అడ్మిషన్ లను వేగవంతం చేయాలని కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున జిల్లాల కలెక్టర్లు, ఐ. టి. ఐ. ప్రిన్సిపల్స్ తో కార్మిక, ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లలో కొత్తగా ఆరు కోర్సులను ప్రారంభించడం జరిగిందని, అడ్మిషన్‌ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాల వారీగా అడ్మిషన్ల ప్రక్రియను ఆయన సమీక్షించారు. ఇందుకు ఆయా జిల్లాల కలెక్టర్లతో కలిసి విస్తృత ప్రచారం చేసి వెంటనే అడ్మిషన్స్ పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ., జిల్లాలో ఆరు కోర్సులకు సంబంధించిన సీట్ల వివరాలను ప్రచారం చేయాలని, విద్యార్థులకు అవగాహన కల్పించి అడ్మిషన్లను పూర్తి చేయాలని ఐ.టీ. ఐ. ప్రిన్సిపల్స్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఐ.టీ. ఐ. కన్వీనర్ జి. ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన వ్యవసాయ సలహాదారులు.

బీర్కూర్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్





బీర్కూరు మండలంలోని మల్లాపూర్ గ్రామస్తులకు శుక్రవారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు మరియు సబ్ కలెక్టర్ కిరణ్మయితో తో కలిసి 40 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడకల గదులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క నిరుపేద కుటుంబము నివాస గృహము లేకుండా ఉండకూడదని ఆయన తెలిపారు. గతంలో కొంతమంది నాయకులు నా పేరు చెప్పుకొని ఎన్నో కాంట్రాక్టులు నిర్వహించి నటువంటివారు నేనే రోడ్లు మరియు రెండు పడక గదులు ఇల్లు కట్టించానాని చెప్పుకుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదని చేతనయితే ఇప్పుడు కట్టించి చూపియాలని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి చెందడమే నా యొక్క ఆశయమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్, శశికాంత్, సానేపు గంగారం, యామ రాములు, మన్నాన్, కొరిమేరఘు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం, 19 అక్టోబర్ 2024

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం కుప్పలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండలంలోకురిసినవర్షానికి తడిసిన ధాన్యన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులెవరు ఆందోళన చెందవద్దని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఆవరణలో ఆరబోసిన ధాన్యం కుప్పలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అధికారులకు సూచించారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అదేవిధంగా తడిసిన ధాన్యానికి అదనంగా తరుగు లేకుండా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కృషి వల్ల నియోజకవర్గంలో ఉన్న రైతుల అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సామెల్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అజార్ ఖాద్రీ, నాగం శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు నాగిరెడ్డిపేట్ మండలానికి ఎమ్మెల్యే రాక

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్, ధర్మ రెడ్డి గ్రామాల్లో శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. మాల్ తుమ్మెద సొసైటీ పరిధిలోని గోపాల్ పెట్, తాండూర్ సొసైటీ పరిధిలోని ధర్మ రెడ్డి గ్రామాలలో ఉదయం 10:30 గంటలకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు హాజరు కావాలని కోరారు.



# బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

**లింగంపేట్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ అందజేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దిన్, మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహిద్, భాస్కర్ గౌడ్, కౌడ రవి, గులాం, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సీఈఐఆర్ ద్వారా బాధితుడికి ఫోన్ అందజేసిన ఎస్సై

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 18**

మాచరెడ్డి మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన భూక్య సుభాష్ తండ్రి పంతులు అనే వ్యక్తి తన ఫోను పోగొట్టుకున్నట్లు మాచరెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మాచారెడ్డి ఎస్ఐ అనిల్ సీఈ ఐ ఆర్ ద్వారా ఫోనును ట్రేస్ చేసి మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో శుక్రవారం బాధితుడికి అప్పగించడం జరిగింది. ఎవరైనా ఫోన్ ను పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు.




# ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశానుసారం కామారెడ్డి పట్టణంలోని వడ్డెర కాలనీ 42వ వార్డులో ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ., స్కూల్ చుట్టు పక్కల ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే స్కూల్లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన ఆహారం గురించి అడిగి తెలుసుకొన్నారు. నాణ్యమైన భోజనం పెట్టాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు. అలాగే పాఠశాలలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటం లేకపోవడంతో వెంటనే మున్సిపల్ చైర్మన్ తెప్పించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎంఈఓ ఎల్లయ్య, కౌన్సిలర్లు చాట్ల వంశీకృష్ణ, పాత శివ కృష్ణమూర్తి, శానిటైజర్ ఇన్స్పెక్టర్ పర్వేజ్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం వినతి పత్రం సమర్పణ.

**ఎడపల్లి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ అనూషకు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒక ఎకరం, అంత కన్నా తక్కువ గా భూమి కలిగిన రైతులు వరి కోసి సుమారు 10 నుండి 15 రోజులు అయినా కూడా వారి ధాన్యాన్ని పెద్ద వ్యాపారస్తులు కొనకపోవడం వల్ల తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అసలే ఋణమాఫీ పథకం అమలు కాక మరియు రైతు భరోసా రాక, 500 బోనస్ కూడా (లేక) రైతులు నానా బాధలు పడుతున్నారు. మండలం లో తక్షణమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తద్వారా చిన్న, సన్న కారు రైతులను ఆదుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కటకం సుధాకర్, కటకం అరుణ్, దేవర్ల నవీన్, నాయకులు ప్యాట గంగాధర్,కంజరి ప్రదీప్, రఘు, సాయి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడి పనితీరు భేష్...

## మెచ్చుకున్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం



**కోటగిరి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 18**

కోటగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ను బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి తమ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ., వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కూచిసిద్దు రైతులకు వరి కొనుగోలు కేంద్రం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా కాటాలను పెట్టించి రైతుల మనసును గెలుచుకున్నాడని, తన పనితీరు భేష్ అని సభాముఖంగా పొగడ్తలతో ముంచెత్తారు. అలాగే వర్ని, బొప్పపూర్, నెహ్రూ నగర్, జాకోర, ఈ ప్రాంతాల వద్ద ఇప్పటివరకు 80 శాతం వరకు అక్కడి రైతులు పచ్చి ధాన్యాన్ని అమ్ముకున్నారని కానీ ఇక్కడ మండల కేంద్రంలోని రైతులు దళారుల వెంట పడకుండా వారి చేతిలో మోసపోకుండా, పచ్చి ధాన్యాన్ని అమ్ముకోకుండా ఎండబెట్టి శుభ్రం చేసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల వద్దనే తమ యొక్క ధాన్యాన్ని తెచ్చి అమ్ముకుంటున్నారని సంతోషాన్ని వ్యక్తం చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా రెండు పంటలు బాగా పండుతున్నాయని, రైతుకు లాభాలు వస్తున్నాయి కాబట్టి డబ్బును వృధా చేయకుండా బంగారము లేదా భూమి తోచినంతగా కొనుగోలు చేసుకోవాలని, వీటి విలువ రోజురోజుకు పెరుగుతుందే కానీ తగ్గదని, వయసులో పెద్దవాడిగా అనుభవంతో చెబుతున్నానని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధర గ్రేడ్ ఏ రకం 2320 రూపాయలు, గ్రేడ్ బి 2300 రూపాయలని ప్రభుత్వము ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు గైక్వాడ్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్, మాజీ ఎంపీపీ పుప్పాల శంకర్, స్థానిక సర్పంచ్ పత్తి లక్ష్మణ్, స్థానిక ఎంపీటీసీ మనోహర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అనిల్ కులకర్ణి, గ్రామ అధ్యక్షుడు ఆనంద్, మండల మైనార్టీ నాయకులు జుబేర్, బాబు ఖాన్, మండల వ్యవసాయ అధికారి బి. శ్రీనివాసరావు, ఏ ఈ ఓ అస్మా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ గ్రామ కమిటీ ఎన్నిక

ఎల్లారెడ్డి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో శుక్రవారం నాడు నిర్వహించిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సమావేశంలో మండల అధ్యక్షులు ఎడ్ల కిషన్ ఆధ్వర్యంలో కొక్కొండ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గ్రామ అధ్యక్షులుగా అల్లాపురం సాయిలు ప్రధాన కార్యదర్శిగా నడిమి దొడ్డి గంగారం ఉపాధ్యక్షులుగా సైదులు కోశాధికారి సుదర్శన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంతి పద్మారావు, డివిజన్ కార్యదర్శి మహేందర్, కార్యదర్శి శివనంద్, టౌన్ అధ్యక్షులు నరేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బిక్కనూర్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్

ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్య సూపర్వైజర్ రాజామణి చెప్పారు. మండల కేంద్రంలో ఫ్రైడే- డ్రైడే సందర్భంగా ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిం చారు. ప్రతి ఒక్కరూ డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు రేణుక, వనజ పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలు చుట్టు శుభ్రంగా ఉంచుకోవాలి

### ఎంపీడీవో నరేష్

లింగంపేట్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్

ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు చుట్టు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాల బారిన పడరని లింగంపేట ఎంపీడీవో నరేష్ అన్నారు. ఆయన శుక్రవారం డ్రై డే ఫ్రైడే లో భాగంగా లింగంపేట్ మండలంలోని మెంగారం, మోతే గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. డ్రమ్ములు, కుండిలల్లో నిల్వనీరు ఉంచు కోవద్దని వారికి సూచించారు. నిల్వ నీరు ఉంచుకున్నట్లయితే దోమలు చేరి రోగాలు బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రా లను పరిశీలించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



## కల్యాణలక్ష్మి చెక్కులను పంపిన చేసిన నాయకులు.

రాజంపేట, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండలంలోని ఆర్గొండ, బస్వన్నపల్లి, కొండాపూర్, గుండారం గ్రామాల్లోని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ ఆదేశాల మేరకు18 మంది లబ్ధిదారులకు స్వయంగా గ్రామాలకు వెళ్లి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, అధికారులు ఎమ్మార్వో, ఆర్ ఐ, ఎంపీడీఓ, ఎంపీవో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాశెట్టి శ్రీధర్, బన్సీలాల్, జనరల్ సెక్రటరీ సంతోష్ రెడ్డి, సెక్రటరీ సంజీవ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సహదేవ్, మండల యూత్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, గ్రామాల అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, విజయ్ రెడ్డి, సాయిలు, నరేందర్, సిద్దిరాం రెడ్డి, యూత్ అధ్యక్షులు నరేష్, భాస్కర్, విజయ్, సీనియర్ నాయకులు ముత్తి రమేష్, సభాకర్ రెడ్డి, తుల రవి, బలెందర్, బండారి శ్రీనివాస్, శ్యామ్సన్, నరేందర్, శ్యామయ్య, లక్ష్మన్, సాయిలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆర్మూర్ లో డిటిడిసి కొరియర్ నిర్వాహకునిపై దాడి.

- 45 రోజులు గడిచిన చేరని పార్సిల్ వస్తువులు.
- కనిపించని 10 లక్షల విలువ కలిగిన వస్తువులు..
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు.






ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్ : ఆర్మూర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న డిటిడిసి పార్సెల్ సర్వీస్ నిర్వాకుడు శివ చేసిన నిర్వాకం. సుమారు 30 నుండి 40 మంది నుండి యూకే, యూఎస్ఏ, స్విజర్లాండ్ తదితర దూర ప్రాంతాలకు పార్సిల్ ద్వారా వస్తువులను పంపడానికి ఇచ్చారు. సుమారు లక్ష 50 వేల రూపాయలు చెల్లించి రసీదులు తీసుకున్నప్పటికీ చేరాల్సిన చోటికి వస్తువులు చేరలేదు..... దీంతో విషయం తెలుసుకున్న బాధిత వినియోగదారులు గురువారం రాత్రి 10 గంటల ప్రాంతంలో కొరియర్ సర్వీస్ వద్దకు వచ్చి నిర్వాహకుడు శివను నిలదీయగా ఇంకా కొంత సమయం పడుతుందని, ఎయిర్ పోర్టులో ఆగిపోయాయని బుకాయించే ప్రయత్నం చేశాడు. దీంతో ఆగ్రహించిన బాధితులు దాడికి యర్ధించారు. కాగా చేసిన తప్పును తప్పుకున్నాడని బాధితులు పేర్కొన్నారు. పార్సెల్ పంపడానికి వస్తువులు తీసుకుని రసీదులు ఇచ్చాను కానీ పంపలేదని ఒప్పుకున్నాడు. వస్తువులు ఎక్కడున్నాయని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదు. ఆగ్రహించిన బాధితులు డిటిడిసి కొరియర్లో వెతకగా కొన్ని వస్తువులు దొరికాయి. సుమారు 40 రోజులు కావస్తుండడంతో వస్తువులకు పురుగులు పట్టి చెడిపోయి ఉన్నాయి. మరో 10 లక్షల విలువైన వస్తువులు లేకపోవడంతో నిర్వాహకుడైన శివను పోలీస్ స్టేషన్ లో అప్పగించి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ డిటిడిసి పార్సిల్ సర్వీస్ పై పూర్తి నమ్మకంతో వస్తువులను పంపించేందుకు ఆశ్రయిస్తే తగిన శాస్తి జరిగిందన్నారు. సుమారు పదిలక్షల విలువైన వస్తువులు, బట్టలు, బూట్లు, సర్టిఫికెట్లు ఉన్నాయని చెప్పారు. ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా పార్సిల్ నిర్వాకునిపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితులు కోరారు.





## సంస్మరణ సభను జయప్రదం చేయండి

భీమ్‌గల్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్

విప్లవసాహిత్య పరిశోధకుడు, శాస్త్రీయ చైతన్య స్ఫూర్తికుడు డాక్టర్.ముత్యం సార్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని సి.పి.ఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ, బాచన్ పల్లి వి.డి. సి చైర్మన్ దొనకంటి నర్సయ్యలు పిలుపు ఇచ్చారు. శుక్రవారం భీమ్‌గల్ మండలంలోని బాచన్ పల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., ప్రొఫెసర్ డాక్టర్ ముత్యం సార్ బాచన్ పల్లి గ్రామ ముద్దుబిడ్డగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వ్యక్తి అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆయన క్రియాశీలకంగా నిలిచాడనీ విప్లవ సాహితి సాంస్కృతి రంగాల్లో మరుగున పడ్డ అనేక సాహిత్యం, కళలను తన పరిశోధనల ద్వారా వెలికి తీసి నేటి విప్లవ వారసత్వంకు అందించిన గొప్ప మార్క్సిస్ట్ పరిశోధకుడు అన్నారు. ఆయన కృషి సాహితి సాంస్కృతి రంగాల్లో ఎంతో విలువైనది, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటంలో ప్రజలను చైతన్యం చేసే విప్లవోద్యమంలోకి ఆకర్షించిన సాహిత్యాన్ని పరిశోధన ద్వారా బయట ప్రపంచానికి చాటిన, భవిష్యత్తరానికి ఉపయోగపడే విధంగా అందించిన గొప్ప విప్లవసాహితి పరిశోధకుడు అని వారు అన్నారు. ఈ ప్రాంత ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచిన ఆయనను స్మరించుకోవడం కర్తవ్యంగా భావించిన బాచన్ పల్లి, భీమ్‌గల్ ప్రాంత ఉద్యమ బిడ్డలుగా భావించి నిర్వహిస్తున్నామని ప్రొఫెసర్ డాక్టర్ ముత్యం సార్ అభిమానులు, ఉద్యమకారులు, ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సంస్మరణ సభ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా ప్రొఫెసర్ కోదండరాం, సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్, ప్రొఫెసర్ అర్.లింబాద్రి తదితరులు హాజరు కానున్నారని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కే.రాజేశ్వర్, ఆర్ .దామోదర్, బి. బాబన్న, జి. సాయరెడ్డి, మండల నాయకులు జి . నడ్పినర్సయ్య, ఈ. రమేష్,ఎస్. కిషోర్, టీచర్ గట్టు. ఈశ్వర్,బాచన్ పల్లి సభ్యులు జూల వంశీ, వన్నెల సుదర్శన్, రావుట్ల పరిపూర్ణ చారి, బొమ్మిడి రవీందర్, ఎల్లుల్ల భూమేశ్వర్, గట్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ముంబై నగరంలో గల్ఫ్ గాయం పుస్తకావిష్కరణ




మెర్పాడ్, అక్టోబర్ 18 సూర్య మేజర్ న్యూస్ : గల్ఫ్ కార్మికుల కోసం గత రెండు దశబ్దాల కాలంగా నిరంతరం పోరాటం చేస్తూ అనుభవంతో డాక్టర్ షేక్ చాంద్ పాషా రాసిన గల్ఫ్ గాయం బయోగ్రఫీ పుస్తకాన్ని ముంబై నగరంలోని మేయర్ హాల్లో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినట్లు ఫోన్ ద్వారా పాషా తెలిపారు. అంతేగాకుండా సూర్య సే శిఖర్ ఫౌండేషన్ చైర్మెన్ చేతుల మీదుగా రాష్ట్ర రత్న అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. గల్ఫ్ బాధితుల పక్షాన నిలబడి ఎన్ ఆర్ ఐ పాలసీ జాతీయ స్థాయిలో అమలు చేయాలని పోరాటం చేస్తూనే ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ సుదీర్ తరే, మంగేష్ నాయక్, డాక్టర్ విమల్ సఫల, డాక్టర్ సందీప్ బాటియ, జడ్జిలు, రిటైర్డ్ ఆర్మీ అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు. అనుభవంలో జరిగిన సంఘటనలు, ఎదుర్కొన్న సమస్యలతో కూడిన గల్ఫ్ గాయం పుస్తకం ముంబై నగరంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పాషా స్పష్టం చేశారు. ఈ పుస్తకంలో గల్ఫ్ బాధితులకు జరుగుతున్న అన్యాయం, వారిని ప్రభుత్వాలు ఏ విధంగా ఆదుకోవాలనే అంశాలను చేర్చడం జరిగిందన్నారు. గల్ఫ్ గాయం పుస్తకంతో పాటు డాక్టర్ సయ్యర్ సమేనా పర్వీన్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రాసిన ఇంద్ర ధనస్సు పుస్తకాన్ని జైలర్ సంఘామిత్ర చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసిన మాజీ సర్పంచ్

నాగిరెడ్డిపేట్, అక్టోబర్, 18,సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రంలోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 30 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను శుక్రవారం నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., విద్యార్థులు లక్ష్య సాధనతో చదువుతూ, చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి, నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షుడు శేఖర్, సీనియర్ నాయకులు ఫరూక్, సుధాకర్, గులాం హుస్సేన్, పాఠశాల పిఈటి ఉపాధ్యాయుడు సబ్బాత్ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలి

రెంజల్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్ : మూగజీవాలకు తప్పనిసరిగా గాలికుంటు టీకాలను వేయించాలని పశు వైద్యాధికారి విట్టల్ అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గల పశువులకు జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా 184 తెల్లజాతి పశువులకు,267 నల్లజాతి పశువులకు గాలికుంటు టీకాలను వేయడం జరిగిందని తెలిపారు. మూగజీవాలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి గాలి కుంటూ టీకాలను తప్పనిసరిగా రైతులు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఇమ్రాన్ బేగ్, పశు వైద్యా సిబ్బంది గంగరాజు, నాగరత్నం, లక్ష్మణ్, నవీన్, సావిత్రి, గోపాల మిత్రులు యశ్వంత్, భాస్కర్, రైతులు తదితరులు ఉన్నారు.



# రాష్ట్రస్థాయి కళ ఉత్సవానికి పాల్వంచ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక.

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 18



పాల్వంచ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల విద్యార్థులు వాయిద్య సంగీతంలో రాష్ట్రస్థాయి కళ ఉత్సవానికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక తెలివితేటలు కలిగి వాయిద్య సంగీతంలో కృషి పట్టుదలతో నేర్చుకొని కామారెడ్డి జిల్లా నుండి కళ ఉత్సవ్‌కి ఎంపికవడం అభినందనీయమని అన్నారు. సంగీతం నేర్పించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి

## ట్రాన్స్కో డిఈ విజయసారధి


లింగంపేట్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్

రైతులు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని ట్రాన్స్కో డిఈ విజయసారధి రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి సెక్షన్ పరిధిలో ఉన్న పరుమల్ల గ్రామాన్ని రైతు పొలం బాట కార్యక్రమంలో భాగంగా సందర్శించి రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ., లూస్ లైన్ లో ఉన్న వంగిన పోల్స్ ఉన్న రైతులు నేరుగా ట్రాన్స్ఫార్మర్ల కు ఫీజులు వేసుకోకూడదని పేర్కొన్నారు. అలాంటి పోల్ ఉంటే స్థానిక లైన్మెన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ మల్లేష్ శెట్పల్లి సంగారెడ్డి సెక్షన్ సబ్ స్టేషన్ ఏఈ హరీష్ రావు, సబ్ ఇంజనీర్ అశోక్, లైన్మెన్లు పండు, రాములు, హైమద్, అంబిరియా రైతులు పాల్గొన్నారు.



# ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నాయకులు తరలిరావాలి

బిక్కనూర్, అక్టోబర్ 18, సూర్య మేజార్ న్యూస్



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన మండలంలోని రామేశ్వర్ పల్లికి చెందిన మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈనెల 20వ తేదీ ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తోట లక్ష్మీ కాంతారావు లు హాజరవుతారని, మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

భీమ్‌గల్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భీమ్‌గల్ ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ కోరారు. శుక్రవారం భీమ్‌గల్ ఐకేపీ సెర్ప్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెండోరా గ్రామంలో ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎపిఎం రవిందర్, సేర్ప్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ., ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తారని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తప్ప, తాలు లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఎపిఎం రవిందర్ మాట్లాడుతూ సిరియల్ నెంబర్ ప్రకారం కాట వేయడం జరుగుతుంది కాబట్టి రైతులు సహకరించాలని కోరారు. సెర్ప్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ., రైతులు పట్ట పాస్ బుక్ అదార్ కార్డు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేర్ప్ అధికారులు నరేష్, రఘు, మహిళా సంఘ అధ్యక్షులు లక్ష్మి, వివొఎ శిరీష, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగారెడ్డి,సాయిరెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు పల్లె శేఖర్, రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

# ఇద్దరికీ జైలు శిక్ష, జరిమానా

రెంజల్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని ఇద్దరికీ జైలు శిక్ష మరియు జరిమానా విధించినట్లు ఎస్సై ఇ.సాయన్న తెలిపారు. కథనం మేరకు మండలంలోని నీలా గ్రామానికి చెందిన సాయినాథ్ మరియు శివశంకర్ అనే ఇద్దరు వ్యక్తులు డయల్ 100 కు ఫోన్ చేసి తాగిన మైకంలో ఇష్టం వచ్చినట్లు న్యూసెన్స్ కు పాల్పడడంతో వారిని అరెస్టు చేసి బోధన్ సెకండ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. కోర్టు ఇద్దరికీ ఒకరోజు జైలు శిక్ష తోపాటు, జరిమానా కూడా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం, 19 అక్టోబర్ 2024

## సైబర్ నేరాల గురించి అవగాహన సదస్సు

**బీబీపేట్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు బీబీపేట్ కస్తూరిబా బాలికల పాఠశాలలో మానవ అక్రమ రవాణా, షీ టీం, చైల్డ్ చైల్డ్ మ్యారేజెస్ మరియు సైబర్ క్రైమ్ పై ఈ హెచ్ టి యు మరియు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., విద్యార్థినిలకు షీటీం గురించి సైబర్ నేరాల గురించి మూడ నమ్మకాలు గురించి రోడ్డు భద్రత గురించి, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా నిర్మూలన మరియు డ్రగ్స్, మత్తు పదార్థాలు గురించి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1 9 3 0 కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్లు 100, 108, 1930, 181 గల నంబర్లు తెలుపనైనది. ఇట్టి కార్యక్రమానికి కళాబృందం సభ్యులు ప్రభాకర్ , సాయిలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ ఆఫీసర్ రాజేందర్, కేజీబీవీ మంగ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఖాళీ పోస్టులను దివ్యాంగులకు కేటాయించాలి

**బిక్కనూర్, అక్టోబర్ 18 సూర్య మెజర్ న్యూస్**

జిల్లాలో గ్రంథాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను దివ్యాంగులకు కేటాయించాలని, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు పుర బాల్ రెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డిని మండలంలోని రామేశ్వర్ పల్లిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకం గా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మండలానికి చెందిన వ్యక్తికి బాలయ్య సంస్థ చైర్మన్ పదవి కేటాయిం చినందుకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యంగా సంక్షేమ సంఘ సభ్యులు ఉడుత సిద్ద రాములు, రాజమౌళి, నాగరాజు, నిమ్మల ఆంజయ్య, చింతమడక సిద్దగౌడ్, శివ, మల్లన్న, ప్రకాష్, బాబు శ్రీను, రాములు, రాజు దివ్యంగులు పాల్గొన్నారు.



## బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

**రెంజల్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్** : మీకోసం మేము సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రానికి చెందిన గోగు విట్టల్ ఇటీవల విద్యుత్ షాక్ గురి అయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన కుటుంబానికి 8000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా నర్సింగపల్లి గ్రామానికి చెందిన పాలంచ గంగాధర్ అనారోగ్య కారణంతో మృతి చెందడంతో ఆయన అంత్యక్రియల నిర్వాణ కొరకు 8 వేల రూపాయలను మీకోసం మేము సేవా సంస్థ ద్వారా రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మహేష్, నాయకులు గోపికృష్ణ, సంగేమ్ శీను తదితరులు ఉన్నారు.



## తెలంగాణ రాష్ట్ర విద్యా మండలి వైస్ చైర్మన్ ను సన్మానించిన మాజీ జెడ్పీటిసి.

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తంను స్థానిక మాజీ జెడ్పీటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి. శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాజీ జెడ్పీటిసి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ., విద్య వ్యవస్థ పై పూర్తి పటిష్టత కలిగిన రిటైర్డ్ ప్రొఫెసర్లను విద్యా మండలి చైర్మన్లుగా నియమించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.



## కేజీబివి లో దారుణం

♦ బంగారు గొలుసు కోసం విద్యార్థినికి వేధింపులు.

♦ అధికారుల అనుమతి లేకుండా మంత్రగాడి వద్దకు విద్యార్థిని తీసుకువెళ్ళిన వైనం.

**మాక్లూర్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

మాక్లూర్ మండల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో దారుణం చోటుచేసుకుంది. బంగారు గొలుసు పోయిందని ఒక విద్యార్థినినీ నందీపేట్ మండలంలో దర్గాకు తీసుకువెళ్ళి మంత్రికుడు మసిపూసి పొర్లు దండాలు పెట్టించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారుల అనుమతి లేకుండా విద్యార్థిని బయటకు తీసుకువెళ్లడం కేజీబివి అధికారుల పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయి. అంతటితో ఊరుకోకుండా విద్యార్థులకు బూతులు తిట్టి స్థానిక




పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిసింది. కేజీబివి ప్రత్యేక అధికారి అనురాధను వివరణ కోరగా నాకేం తెలియదు అని సమాధానం చెప్పడం జరిగింది.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన యువతికి సన్మానించిన ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని రాధా విట్టల్

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన బెస్త సంగయ్య నవనీత దంపతుల కుమార్తె కావేరి వరంగల్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో శుక్రవారం ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని రాధా విట్టల్ విద్యార్థినీ కావేరి కి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బోయిని రాధా మాట్లాడుతు., మధ్య తరగతి కుటుంబానికి చెందిన కావేరి అత్యుత్తమ వైద్య విద్య సీట్‌ను పట్టుదలతో చదివి సీటు సంపాదించడం గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. వైద్య విద్యలోనూ పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్‌గా రాణించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావలన్నారు. కోర్సు పూర్తిచేసిన అనంతరం డాక్టర్ గా నిరు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. బెస్త కావేరి నీ ఆదర్శంగా తీసుకొని



గ్రామీణ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షులు శేఖర్, మాజీ ఎంపిటిసి భోదనం సుధాకర్, మాజీ మైనార్టీ మండల అధ్యక్షులు ఫారూఖ్, నాయకులు, గులాబ్ హుస్సేన్, ఖలీమ్, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పై అవగాహన





**మాక్లూర్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

డెంగ్యూ జ్వరం నివారణ మన ఇంటి నుంచే జాగ్రత్తలు పాటించాలని మాక్లూర్ ప్రాథమిక కమ్యూనిటీ హెల్త్ అధికారి వెంకటేశం తెలిపారు. శుక్రవారం మండలం లోని చిక్లీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., వర్షాలు పడటం వల్ల డెంగ్యూ జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇంటి ఆవరణల్లో శుభ్రత పాటించాలన్నారు. ప్రతి వారం తప్పనిసరిగా నీటి తొట్లను శుభ్రం చేయాలన్నారు. అనంతరం గ్రామంలో దోమ, లార్వా ఉన్న ప్రాంతంలో టేమొపాస్ మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుధాకర్, సుమతి, కార్యదర్శి నవీన్, ఏఎన్ఎంలు రాణి, శాంత, ఎంఎల్ హెచ్పి రేణుకా, ఆశ కార్యకర్తలు సువర్ణ, మంజుల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

